సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 19 ఏప్రిల్ 2024
పేజీలు : 9

## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు : కమీషనర్ సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో నీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు రాగన్నగూడ వార్డు కార్యాలయంలో మున్సిపల్, హెచ్ఎం.డబ్ల్యూ. ఎస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో గల కాలనీలలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, నీటి ఎద్దడి నివారణకు హెచ్ఎం.డబ్ల్యూ.ఎస్ అధికారులతో 24 గంటలు సమన్వయం చేసుకోవాలన్నారు.నీటి సమస్యలు తలెత్తినట్లయితే 9502025421, 9959262844 నెంబర్లను సంప్రదించాలన్నారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం.డబ్ల్యూ.ఎస్ డీజీఎం సునీల్, మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, మల్లికార్జున్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, వాటర్ మెన్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాసాని విజయం ఖాయం



- మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ధీమా
- గురువారం నాడు బీఆర్ఎస్ బీ-ఫామ్ అందజేసిన కేసీఆర్
- బీసీ బిడ్డ విజయాన్ని మాజీ
- సీఎంకు బహుమతిగా ఇస్తామన్న సబితారెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) ః చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయమని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన కాసాని విజయాన్ని నిలువరించలేని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గురువారం నాడు బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ బీ-ఫామ్ అందజేశారు. దీంతో పాటు రూ.95లక్షల చెక్కును కూడా మాజీ సీఎం జ్ఞానేశ్వర్‌కు అందజేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపిగా గెలిచి రావాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కేసీఆర్ ఆశీర్వదించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉందని, మెజార్టీ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు చెందిన వారే కావడంతో జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయానికి కలిసివచ్చే అంశంగా కనిపిస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బీసీలందరూ ఏకమైతే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపును ఎవ్వరూ ఆపలేరని సీఎం చెప్పారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర సమితా కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ చేతులమీదుగా బీ-ఫామ్‌ను తీసుకున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ ధాఖలు చేస్తానని ప్రకటించారు. నామినేషన్ వేసిన తర్వాత బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో స్పీడ్ పెంచనున్నారన్నారు.

**చేవెళ్ల విజయాన్ని కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం : సబితారెడ్డి**

అత్యధికులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విజయం సాధించిన చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, ఈ విజయాన్ని మాజీ కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని విద్యాశాఖ సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫామ్ అందించిన సబితారెడ్డి... చేవెళ్లలో పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. అబద్ధాల కాంగ్రెస్ ఇచ్చిన బోగస్ హామీలను నమమవద్దని సబితారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వికారాబాద్ అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాసాని వీరేష్, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్‌కు తొలిరోజు...

# మూడు నామినేషన్లు

## అందరూ స్వతంత్ర అభ్యర్థులే

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : లోక్ సభకు జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే తొలిరోజు జిల్లాలోని చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ విషయాన్ని జిల్లా ఎలెక్షన్ రిటర్నింగ్ అధికారి శశాంక స్పష్టం చేశారు. సోషలిస్టు ఇండియా పార్టీ అభ్యర్థిగా బి.వెంకట్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పాలమాకుల మధు ఒక్కొక్కరు ఒక్కొ నామినేషన్ పత్రాల జత చొప్పున తమ నామినేషన్‌ను ధాఖలు చేశారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ కార్యాలయంలో ఈ నామినేషన్లు వేశారని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.



1 - స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంకకు తన నామినేషన్‌ను సమర్పిస్తున్న దృశ్యం.



2 - సోషలిస్టు పార్టీ ఇండియా పార్టీ అభ్యర్థిగా బి.వెంకట్ రమేష్ బాబు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు తన నామినేషన్ సమర్పిస్తున్న దృశ్యం.



3 - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు తన నామినేషన్‌ను సమర్పిస్తున్న దృశ్యం.

# అట్టహాసంగా ఈటెల నామినేషన్



- ఈటెల సేవలు తెలంగాణకే కాదు దేశానికి అవసరం
- కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరీ
- ప్రమాదవశాత్తు అధికారంలోకి కాంగ్రెస్
- జి. కిషన్ రెడ్డిమల్కాజిగిరి గడ్డ మీద ఎగిరేది బీజేపీ జెండానే
- బీజేపీ ని ఆపగలిగే దమ్ము రెండు పార్టీలకు లేదు
- మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్
- బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే భేతి

3 లో

# బీజేపీతోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం



- చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- నేను ఎంపీగా ఉన్నప్పుడు చేసిన పనులు తప్పా గత ఐదేళ్లలో చేసిందేమీలేదు
- రంజిత్‌రెడ్డి పనితీరుపై కొండా విమర్శలు
- స్థానికుడిగా నియోజకవర్గంలోని ప్రతి ఊరూ తిరిగానని వ్యాఖ్య
- ఇక్కడి ప్రతి సమస్యపై అవగాహన ఉందన్న కొండా
- నా చేవెళ్ల ప్రజలకు ఏం చేయాలో నాకు తెలుసని వ్యాఖ్య
- మోడీ సహకారంతో అన్నీ చేసి చూపిస్తానని కొండా ప్రకటన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : భారతదేశం భద్రంగా ఉండాలన్న, ప్రతీ పౌరుడు ధీమా బతకాలన్నా, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సుబిక్షంగా ఉండాలన్నా... మరోసారి భారత ప్రధానిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఉందని చేవెళ్ల మాజీ ఎంపీ, తాజాగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. అదే క్రమంలో

మిగతా 2లో

# బీజేపీతోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం





మొదటిపేజీ తరువాయి... చేవెళ్ల అభివృద్ధి కూడా బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో అంతకు ముందు చేవెళ్ల ఎంపీగా ఐదేళ్లు పదవిలో ఉన్న సమయంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, మంజూరు చేయించిన నిధుల విషయంలో లెక్కలతో సహా గుర్తు చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడిన కొండా... దేశ అభివృద్ధి గాని, రాష్ట్రం అభివృద్ధి గాని, చేవెళ్ల అభివృద్ధిగాని కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ హామీని ఇప్పటి వరకు అమలు చేయలేని దుస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని మళ్లీ నిమ్మ ఓట్లు వేసే పరిస్థితుల్లో ప్రజలు లేరని కొండా విమర్శించారు. చేవెళ్ల ప్రజలకు అవసరమైన అనేక సౌకర్యాలను తాను ఎంపీగా ఉన్నప్పుడే తీసుకువచ్చానని, తాను పదవిలో ఉన్నప్పుడు మంజూరు చేయించిన అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు ప్రధాన రహదారిని గత ఐదేళ్ల కాలంలో పూర్తి చేయ లేని అసమర్థ ఎంపీ రంజిత్‌రెడ్డి అని కొండా విమ ర్శించారు. ఈ సారికూడా కేంద్రంలో మళ్లీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, చేవెళ్ల ఎంపీగా తనను ఆశీర్వదిస్తే... అప్పుడు చేసిన పనులు కాకుండా మిగిలిపోయిన మరికొన్ని పనులను కూడా పూర్తిచేసి చూపిస్తానని కొండా విశ్వాసం వ్యక్తం చేశారు.

**నేను లోకల్**

చేవెళ్లకు నేనే లోకల్. స్థానికుడిగా తాను జిల్లాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించానని, గ్రామాల్లోని అన్ని సమస్యలపై అవగాహన కల్గి ఉన్నానని కొండా అన్నారు. పుట్టిపెరిగిన నా ప్రాంత ప్రజల అవసరాలు తీర్చడానికి తాను ప్రతిక్షణం అందుబాటులో ఉన్నా నని విశ్వేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో కూడా దేశ అభివృద్దే ధ్యే యంగా ముందుకు సాగుతున్న నరేంద్రమోడీ నాయకత్వంలో పనిచేసే అవకాశాన్ని కల్పిస్తే... చేవెళ్ల అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు.

**రంజిత్ ఏం చేశాడో చెప్పాలి**

గత ఐదేళ్ల కాలంలో చేవెళ్లకు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి ఏం చేశారో చెప్పాలని విశ్వేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. అంతకు ముందు తాను స్వయంగా ప్రారంభించిన అనేక పనులను కనీసం పూర్తి చేయలేకపోయాడని, అందుకు నిదర్శనమే చేవెళ్ల (అప్పా నుంచి మన్నెగూడ) ప్రధాన రహదారి అన్న కొండా... రోడ్డు వేయడానికి చేతకాక అనేకమంది ప్రాణాలు పోయేందుకు కారకుడయ్యాడని విమర్శించారు. ఇంకా చాలా విభాగాలలో తాను చేసిన పనులను కనీసం ముందుకు సాగించలేకపోయాడని విమర్శించారు.

**బీజేపీలో చేరికలు**

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గమునకు చెందిన తెలంగాణ జాగృతి అసెంబ్లీ కన్వీనర్ కొండా పరమేష్ గౌడ్, వారి అనుచరులు 50 మందితో కలిసి చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో గురువారం నాడు బీజేపీలో చేరారు. నగరంలోని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వీరంతాపార్టీలో చేరినారు. బీజేపీ, మోడీతో పాటు కొండాపై విశ్వాసంతో తామంతా పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. వారందరికి కండుకాలు వేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారాగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవేందర్, కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్, పత్తి శ్రీనివాస్ భీమార్జున రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డే నరసింహ, మల్లేష్ కురుమ, సిద్ధులు కురుమ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి రంజిత్ రెడ్డి గెలుపు తథ్యం

★ చేవెళ్ల పార్లమెంట్ సీటు కాంగ్రెస్ ఖాతాలోకే
★ ధర్మ పోరాటంలో గెలిచేది మనమే
★ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ధీమా
★ ప్రజా క్షేమాన్ని మరిచి మాయ మాటలు చెప్పే బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు
★ చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ధ్వజం
★ కుల్కచర్లలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం



కుల్కచర్ల రూరల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18)ః మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నిల్లో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి విజయం తథ్యమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అధ్యక్షతన పివిఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మండల బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలే చేవెళ్ల పార్లమెంటు పహారలో విజయం సాధించేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్పందిస్తూ సొంత వ్యాపారాలు చేసుకుంటుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరాడని ఘాటుగా విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయని కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. అంగట్లోకి కొత్తగా మారువేషం వేసుకొని మతాలను విభజిస్తూ ఓట్లు అడిగే పార్టీని నమ్మే పరిస్థితిలో చేవెళ్ల ప్రజలు లేరని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎంపిక పోటీ చేసేందుకు అభ్యర్థులు లేకుంటే ఎక్కడో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ నువ్వు ఒప్పించి అభ్యర్థిగా ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ పోటీలో కూడా లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని దిమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్య హరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, స్థానిక ఎంపిటిసి ఆనందం, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, చంద్రభూపాల్ రావు, మాజీ ఎంపీపీ అంజీలయ్య గౌడ్, సీనియర్ నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, తమ్మలి రామచంద్రయ్య, అడ్వకేట్ నరసింహ యాదవ్, కృష్ణారెడ్డి, జలీల్, సతీష్ నాయక్, మోత్కూరి వెంకటేష్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు వేయడంలో పాల్గొనాలి : కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటర్ నమోదు, ఎన్నికల భాగస్వామ్యం () అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగానే సెయింట్ పాల్ కాలేజ్ అఫ్ ఫార్మసీలో ప్రత్యేక ఓటరు నమోదు మరియు ఎన్నికల భాగస్వామ్యం ఓటింగ్ యొక్క ప్రాముఖ్యతను మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి తెలియజేయడం జరిగింది. అర్హులైన ప్రతి ఓటరు ఓటు వేయడంలో పాల్గొనెలా ప్రోత్సహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. కిరణ్మయి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఇ.ఇ హరీష్, వార్డ్ అధికారి నాగరాజ్ , సంపత్, జవాన్ శివ, శివకార్తీక్, కాలేజ్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు .

## ముడిమ్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం

★ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు మేలు
★ రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల,రావులపల్లి గ్రామాల్లో ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంఛార్జి పామేన భీం భరత్, ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలువుకు కృాఎషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృాఎద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృాఎద్ధి సాధించాలంటే చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపించుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇంఛార్జి చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతిభీం భరత్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమంతావెంకట్ రెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి గోనె సరితాప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, దావల్ గారి గోపాల్ రెడ్డి,రామచంద్రయ్య గౌడ్, ఎంపీటీసీ గుండాల రాములు, డైరెక్టర్ నరేందర్, మాజీ వార్డ జైపాల్ రెడ్డి, యాదగిరి, హన్మంత్ రెడ్డి, నాయకులు వాజిద్, జంగారెడ్డి, కోరే రాజు,లక్ష్మయ్య, శంకర్ గౌడ్, సత్యం గౌడ్, మహమ్మద్, ఖాజా మోహినుద్దీన్, గోపి, శివ కుమార్, మాధవ్ రెడ్డి, దర్శన్, నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా ఈటెల నామినేషన్

● ఈటెల సేవలు తెలంగాణకే కాదు దేశానికి అవసరం ● కేంద్ర మంత్రి హరి దీప్ సింగ్ పూరీ ● ప్రమాదవశాత్తు అధికారంలోకి కాంగ్రెస్ ● జి. కిషన్ రెడ్డిమల్కాజిగిరి గడ్డ మీద ఎగిరేది బీజేపీ జెండానే ● బీజేపీ ని ఆపగలిగే దమ్ము రెండు పార్టీలకు లేదు ● మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ● బీజేపీ లో చేరిన మాజీ ఎమ్మెల్యే భేతి



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః బీఆర్ఎస్ గెలిచి ఢిల్లీకి వచ్చి చేసేదేమీ లేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాలను గెలువబోతున్నట్లు చెప్పారు. శుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ సమర్పించే సందర్భంగా శామీర్ పేటలోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జి.కిషన్ రెడ్డి మాట్లాడారు.

**బీజేపీలో చేరిన భేతి సుభాష్ రెడ్డి**

ముందుగా ఉప్పల్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న, బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ సునీల్ గౌడ్ లు కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, జి. కిషన్ రెడ్డిల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. బేతి సుభాష్ రెడ్డితో పాటు ఉప్పల్ కు చెందిన పలువురు నేతలకు కిషన్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ప్రమాద వశాత్తు అధికారంలోకి కాంగ్రెస్: కిషన్ రెడ్డి**

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. మేము ఎవరికి బీటీం కాదని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ అనేది లేదని, వారికి ఒక్క సీటు రాకపోయినా చేసేదేమి లేదన్నారు.ప్రమాదవశాత్తు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బీజేపీదే అధికారమని జోస్యం చెప్పారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఏ శక్తి అపలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ నాయకత్వం ఉన్నంత వరకు బీజేపీకి థోకా లేదన్నారు.రాహుల్ గాంధీ ఏమి మాట్లాడుతున్నారో.. అయనకే తెలియట్లేదన్నారు. కాంగ్రెస్ ఏం హామీలు ఇచ్చిందో కూడా అర్థం కావడం లేదని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. ధైర్యం, సత్తా కలిగిన నాయకత్వం నరేంద్ర మోడీలో ఉందన్నారు. ఈటల రాజేందర్ అనేక ఉద్యమాలు చేశారు, ఆటు పోట్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు. మల్కాజిగిరిలో అత్యధిక మెజారిటీతో ఈటల గెలువబోతున్నట్లు విశ్వాసం ఉందని తెలిపారు. పార్టీ శ్రేణులంతా డోర్ టూ డోర్క్యాంపెయిన్ చేయాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటి వరకుదేశాభివృద్ధి కోసం ఏమి చేశాం.. రానున్న ఐదేళ్ల కాలంలో ఏమి చేయబోతున్నాం అనే అంశాలను ఓటర్లకు వివరించాలని కోరారు.



మాట్లాడుతున్న కేంద్రమంత్రి హరి దీప్ సింగ్

**కంటోన్మెంట్ అసెంబ్లీ కీలకమే:**

మల్కాజిగిరి పార్లమెంట్ తో పాటుకంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ విజయంసాధించాలని జి.కిషన్ రెడ్డి అన్నారు.కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి వంశ తిలక్ అనేకఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్,బీఆర్ఎస్ లు ఎన్ని కుట్రలు చేసినా.. బీజేపీ గెలుపును అపలేరన్నారు. మల్కాజిగిరిపార్లమెంట్ ఓటర్లు నరేంద్ర మోడినాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోల్ల విక్రం రెడ్డి ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ ప్రభాకర్, బొడిగే శోభ, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, ఘట్ కేసర్ ఎంపీపీ, మేడ్చల్ ఇన్ చార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ మల్లారెడ్డి,జిల్లాల తిరుమల్ రెడ్డి వివిధ అనుబంధ కమిటీల పదాధికారులు,మహిళా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అట్టహాసంగా నామినేషన్:**



భారీ ర్యాలీతో నామినేషన్కు తరలిన ఈటెల

నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఈటల రాజేందర్ నివాసం సందడి నెలకొంది. నామినేషన్ పత్రాలకు ఈటల సతీమణి జమున శామీర్ పేటలోని కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలుచేయించారు. నామినేషన్వేసేందుకువెళ్లుతున్న ఈటలకు మంగళహారతులు ఇచ్చి సాగనంపారు. ఈటల రాజేందర్ తన నివాసం నుంచి మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఈటల వెంట ఆయన సతీమణి జమున, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ తదితరులు నామినేషన్ పత్రాలను సమర్పించేందుకు వెళ్లారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో కార్యాలయంలోపాల్గొన్నారు. కలెక్టర్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి గౌతం పోట్రు కు నామినేషన్ పత్రాలనుసమర్పించారు.



## మహిళపై అత్యాచారం, యువకుడి రిమాండ్



ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(ఏప్రిల్ 18) : వివాహిత మహిళలను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడిన యువకుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో జరిగింది. ఇన్స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం...పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడకు చెందిన ఓ వివాహిత మహిళ(30) ఈ నెల 16న ఘట్కేసర్ పట్టణానికి తన పని నిమిత్తం వెళ్లి తిరిగా రాత్రి ఆటోలో అన్నోజిగూడ చేరుకుంది. ఆటో దిగిన మహిళ ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ రోడ్డులో నడుచుకుంటు వెళ్లుచుండగా అన్నోజిగూడకు చెందిన ఉమేష్ నాయక్(22) వివాహిత మహిళను అడ్డగించి తన ద్విచక్ర వాహనంపై బలవంతంగా ఎక్కించుకొని ఎల్ఐజి కాలనీ సమీపంలో ఉన్న నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయాడు. అట్టి మహిళను బెదిరించి బలవంతంగా అత్యాచారం చేసి అక్కడినుండి పారిపోయాడు ఇంటికి చేరుకున్న మహిళ జరిగిన విషయాన్ని కుటంబ సభ్యులకు తెలిపింది. ఘటనపై బాధితురాలు పోచారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని గురువారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



బోల్తా పడిన ట్రాక్టర్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బషీరాబాద్ మండలం మంతటి నుండి టాక్టర్ నంబర్ టీఎస్ 34 - టీబీ5406 నారాయణపూర్ రైల్వే లైన్ నుండి డ్రైవర్ అతివేగంగా నడుపుతూ రోడ్డు గుంతలుగా ఉండడం తెలియక టాక్టర్ అదుపు తప్పి బోల్తా పడ్డట్లు తెలిపారు. డ్రైవర్ ట్రాక్టర్ పై నుండి కింద పడడంతో టాక్టర్ ట్రాలీ డ్రైవర్ మీద పడగా డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విట్టల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.డ్రైవర్ణు పాత తాండూర్ కు చెందిన వ్యక్తిదిగా గుర్తించినట్లు తెలిపారు.

## జిల్లా కోర్టు భవన నిర్మాణం కోసం భూమిని కేటాయించండి

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ను కోరిన జిల్లా న్యాయవాదులు



స్పీకర్కు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(ఏప్రిల్18)ఃజిల్లా కోర్టు భవనం నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ను జిల్లా న్యాయవాదులు కోరారు.గురువారం వారు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి సమీంలోని హర్టికల్చర్ భూమి సర్వే .నెంబర్ 296,302,303,304, 306 లో గల 15 ఎకరాల భూమిని కోర్టు నూతన భవన నిర్మాణానికి కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ ఎం.అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటేష్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖయ్యుమ్,న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసరావు, బాలయ్య, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతలపై లైడర్ సర్వే



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18): కొడంగల్–నారాయణ పేట ఎత్తిపోతల పథకం సర్వే పనులను ముమ్మరం చేశారు. పథకం అమలు కోసం ఇప్పటి వరకు గ్రౌండ్ లెవల్లో కాలువల తవ్వకం, పొలాలకు సాగునీరందే విధానంపై సర్వే కొనసాగింది. తాజాగా పథకం సర్వే కోసం హెలిక్యాప్టర్ ద్వారా పది రోజుల పాటు లైడర్ సర్వే చేపట్టనున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన హెలిక్యాప్టర్ బుధవారం వికారాబాద్కు చేరుకోగా గురువారం కొడంగల్ పట్టణ శివారులోని హెలిప్యాడ్కు వచ్చింది. జూరాల బ్యాక్ వాటర్ నుంచి మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల్లోని చెరువులను నింపుతూ కొడంగల్ మండలంలోని హస్నాబాద్, దౌల్తాబాద్ మండలంలోని బాలంపేట, బొంరాస్పేట్ మండలంలోని కాకరవాణి ప్రాజెక్టుల్లో నీరందించేందుకు కసరత్తులు చేస్తున్నారు. కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకం పూర్తయితే కొడంగల్ ప్రాంతంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందనుంది.

## గణపతిని పూజిస్తే సకల విఘ్నాలు తొలుగుతాయి

● గణపతి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



గణపతి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః అగ్ర పూజ్యుడు గణపతిని పూజిస్తే సకల విఘ్నాలు తొలుగుతాయని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి ఏవీ ఇన్ఫో ప్రైడ్లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో, పండితుల వేద మంత్రాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ తొలి పూజలందుకునే గణపతిని పూజిస్తే సకల అభిష్టాలు నెరవేరడమే గాకుండా ఆయురారోగ్యాలు, కలుగుతాయని, అగ్ర పూజ్యుడు గా కొలిచే దైవంగా వినాయకుడిని కొలిస్తే సకల విఘ్నాలుతొలగి శుభాలు కలుగుతాయన్నారు.

## మనువాదాన్ని ఓడిద్దాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : ప్రజా సంఘాల పిలుపు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18): మనువాదాన్ని ఓడించి భారత రాజ్యాం గాన్ని కాపాడుకుందామని ప్రజాసంఘాల నాయకులు పిలుపుని చ్చారు. గురువారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని భారత్ జోడో అభియాన్ ముద్రించిన కరపత్రాలను భారత్ జోడో అభియాన్ మహేశ్వరం అసెంబ్లీ ప్రజా సంఘాల నేతలు రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, అద్వర్యంలో తెలంగాణ స్టేట్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ్మా, దళిత బహుజన శ్రామిక యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండు నర్సింహ్మా, తెలంగాణ ప్రజా సంఘాల జెవిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము తిరుపతి, కందుకూరు మాజీ యం.పి.టీ.సి కొమ్మగళ్ల జంగయ్య, భారత్ జోడో అభియాన్ మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ కె.స్వప్న, అసైన్డ్ భూముల సర్వ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కటికెల శ్రీహరి ముదిరాజ్ లు కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... మనువాదాన్ని ఓడిద్దాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.. అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఓటు అనే అయుధంతో మనువాద బిజెపి తో యుద్ధం చేయాలని కోరారు, మనిషి మనిషిగా చూడని మనువాదాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకొవాలని దళిత బహుజన మైనారిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత్ జోడో అభియాన్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమని చేవెళ్ల, సికింద్రాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ లో ముఖ్యంగా చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం అసెంబ్లీలో కార్యక్రమలను ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు, విద్య, ఉద్యోగం, ఆస్తులు, సంపదలను రాజకీయ అధికారాన్ని అణగారిన వర్గాలకు మనువాదం దూరం చేసిందన్నారు. మానవ హక్కుల ను అందించిన రాజ్యాంగాన్ని 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదె పదె ప్రకటిస్తున్న బిజెపి కేంద్ర మంత్రుల కుట్రలను అర్థము చేసుకొని ఈ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ గత పదేళ్ళుగా మోడి ఇచ్చిన ఎ ఒక్క హమిని నేరవెర్చలేదన్నారు.

## బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా హరికృష్ణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్18):భారతీయ జనతా పార్టీ, బీజేవైఎం యువ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన బోడ హరికృష్ణ నేత నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి యాదీష్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు బిజెపిలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు.నమ్మకంతో తనపై ఈ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో యువతకు ఉన్న సమస్యలపై పోరాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడటంలో బీజేఎంసీ కమిషనర్ అలసత్వం

**- స్థలం గురించి కార్పొరేటర్లు ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడుతున్న కమిషనర్**

**- ఎవరి కోసం కమిషనర్ నిర్లక్ష్య వైఖరి**

**- ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి**

**- బీజేఎంసీ కార్పొరేటర్లు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 181 లో రెండు ఎకరాల 7 గుంటల స్థలాన్ని బీజేఎంసీ కార్యాలయం కోసం కేటాయించారు. ఈ స్థలంలో నుంచి కార్పోరేషన్ కార్యాలయానికి 2500 గజాల స్థలంలో కార్యాలయాన్ని నిర్మించారు. మిగిలిన స్థలంలో హద్దు బందులు ఏర్పాటు చేసి కాపాడుకోవాల్సిన అధికారులు దాన్ని అలాగే వదిలేయడంతో దానికి ఆనుకొని ఉన్న స్థల యజమానులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి యత్నించారు. గతంలో బీజేఎంసీ కార్పొరేటర్లు 16 మంది గండిపేట్ మండల తహశీల్దార్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేయగా వారు రెండు ఎకరాల ఏడు గుంటల స్థలాన్ని మార్కింగ్ చేశారు. హద్దులను ఏర్పాటు చేయించారు. ఈ స్థలాన్ని కార్పోరేషన్ కమిషనర్ ఫెన్సింగ్ వేయాలని కార్పొరేటర్లు కోరగా కమిషనర్ దానిపై స్పందించడం లేదని ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు మేలు చేయడానికి కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాన్ని దారాదత్తం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇదే విషయాన్ని గురువారం కమిషనర్‌ను వివరణ కోరగా కార్పొరేటర్లపై దురుసుగా ప్రవర్తించారని వారు వివరించారు. కార్పొరేటర్లు చెప్పినట్లుగా నేను చేయనని, నాకు నచ్చినట్లు చేస్తానని కమిషనర్ దురుసుగా మాట్లాడినట్లు కార్పొరేటర్లు తెలిపారు. ఈ మేరకు కార్పొరేటర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరితే తమపైనే కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరి మెప్పు పొందడానికి కమిషనర్ ఇలా ప్రవర్తిస్తున్నాడని ప్రశ్నించారు. ఈ వెంచర్‌కు ఆనుకొని ఉన్న వ్యక్తుల వద్ద భారీగా ముడుపులు అందుకున్నారని తమకు అనుమానాలు ఉన్నాయని, అందుకే కమిషనర్ ఫెన్సింగ్ నిర్మాణానికి వెనుకాడుతున్నారని అన్నారు. దీంతో పాటు ప్రభుత్వ స్థలానికి ఆనుకొని ఉన్న వెంచర్‌కు అనుమతులు కూడా లేవని వారు తెలిపారు. ఆ వెంచర్‌లో నిర్మాణాలు జరుగుతుంటే కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్పోరేషన్‌లో జరుగుతున్న అవినీతిని ఎండగడుతామని, ప్రభుత్వ స్థలాన్ని కాపాడేవరకు ఉపేక్షించేది లేదని వారు వెల్లడించారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించకపోతే జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

## బీజెపి పార్టీలో చేరిన ఇబ్రహీంపట్నం మాజీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బత్తుల నవీన్ గౌడ్



తుర్కయంజాలు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : బీఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బత్తుల నవీన్ గౌడ్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి గురువారం బీజేపీ పార్టీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, మాజీ భువనగిరి ఎంపి, ప్రస్తుత భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా (బీజెపి) పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కుంట్లూరు వెంకటేష్ గౌడ్, కొంద్రు పురుషోత్తం ,నోముల కార్తీక్ గౌడ్ ,ప్రేమ్ సాయి, బత్తుల సుమన్ గౌడ్, బత్తుల ప్రమోద్ గౌడ్ ,పల్లె అరుణ్ గౌడ్, సంరెడ్డి వంశీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం : కౌన్సిలర్ చంద్రమౌళి



శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 19)....., కాలనీ అభివృాఎద్ధికి దాతల సహకారం మరువలేని దని కౌన్సిలర్ చంద్రమౌళి అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో గున్నాల కృాఎష్ణారెడ్డి బోర్ వేయించగా, సంకేపల్లి నర్సింలు బోర్ మోటర్ ఇప్పించారు. కాగా గురువారం రోజున కౌన్సిలర్ చంద్రమౌళి చేతుల మీదుగా బోర్ మోటారును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య తీర్చేందుకు దాతల ముందుకు రావడం సంతోషకరమన్నారు. సమస్యల సాధన కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా దాతల సహకారం కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాత ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ రామచందర్, కార్యదర్శి సంజీవరావు, లక్ష్మయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్‌గా ఎంపిక



**వన్నవాడ రవీందర్ రెడ్డి**

యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 18): బీజేవఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ గా యాచారం మండలం సింగారం గ్రామానికి చెందిన వన్నవాడ రవీందర్ రెడ్డిని ఎంపిక చేశారు. గురువారం బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అధీష్ ఉత్తర్వులు జారీచేసి..నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బిజెపి పార్టీ లో చిన్ననాటి నుండి జాతీయ భావాలతో పెరిగి విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు పనిచేయడం జరిగింది. ఏబీవీపీలో చురుకైన కార్యకర్తగా పనిచేయడం జరిగింది. పార్టీ గుర్తించి ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి .బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు భాష. యదిష్. బిజెపి మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్ కి కృాఎతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలువు కోసం కృాఎషి చేస్తానని తెలిపారు.

## ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 19) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కార్యకర్తలు మరింతగా కృాఎషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి అన్నారు. మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి నే గెలిపించాలని వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృాఎద్ధి కోసం ఎంత కృాఎషి చేస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోనే దేశం సర్వతోముఖాభివృాఎద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి , గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, రాములు. నాయకులు షేరి అనంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రాజు గౌడ్,పాండురంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టౌఫిక్, రఘునందన్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ గెలుపు కోసం కృషి చేస్తా : జాకెట దేవ

● నిత్యం మూడవ వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉంటున్న దేవ



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18) : తాను రాజకీయ ఓనమాలు నేర్చుకున్న కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని నిర్ణయం తీసుకున్నట్లు జాకెట దేవ అన్నారు. ఓట్లు వేసి గెలిపించి కౌన్సిలర్గా అవకాశం ఇచ్చిన ప్రజలతో పాటే ఇక ముందు నా ప్రయాణమని వాళ్ళ కష్టసుఖాలలో ముందుండి వారి అభివృద్ధి, శ్రేయస్సు కోసమే కృషి చేస్తానని మేడ్చల్ పురపాలక సంఘం మూడో వార్డు కౌన్సిలర్ జాకెట దేవ అభిప్రాయం వ్యక్తం చేశారు. చిన్నచిన్న కాంట్రాక్టులు చేసుకుంటున్న జాకెట్ దేవ తన తండ్రి, రాజకీయ గురువు జాకెట మల్లేష్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ మండల ప్రజలకు చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని తాను ప్రజలకు తనవంతు సేవ చేయాలని కాంగ్రెస్ పార్టీలో చేరి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తనతో పాటు ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీకి తన వంతు సేవ చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచిన అనంతరం తన వార్డులోని ప్రజలకు సేవ చేశారు. ఓట్లు వేసి కౌన్సిలర్ గా గెలిపించిన ప్రజల కోసమే తన రాజకీయ



జీవితమని ఇక భవిష్యత్ కాంగ్రెస్ పార్టీకే అంకితమని ఆయన తెలిపారు.

ఎంపీ గెలుపు కోసం కృషి చేస్తా :

పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాటి నుంచి పార్టీ ఎంపీ అభ్యర్థిగా నిలిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం నిత్యం తన వార్డులో ఉదయం సమయంలో ప్రతిరోజు కాలినడకన ఇంటింటికి తిరుగుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా నిలిచిన పట్నం సునీతమహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తానని దీంతో పాటు తన వార్డులోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి పార్టీ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

## పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు



ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ త్రిలేశ్వర్ రావు




ఓటు హక్కు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండడం ఎంతో కీలకమైనదని పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రాం-2024పై మున్సిపల్ అధికారులు, రీసోర్స్ పర్సన్స్ స్వయం సహాయక బృందాలకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అందరూ వోటు హక్కు కోసం అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా తమ హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుదం లాంటిదని అభివర్ణించారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మెప్మా అధికారి అనిల్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు

# ఏఆర్ఓ కార్యాలయం నుంచి విధులు నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

● మేరినాట్ స్కూల్ వద్ద స్ట్రాంగ్ రూం పరిశీలన



ఏఆర్ఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.



స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్,మేజర్న్యూస్(ఏఫ్రిల్18):పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినందున గురువారం నుండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరూ ఏఆర్ఓ కార్యాలయం నుండే విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా అధనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.గురువారం ఆయన పార్లమెంట్ ఎన్నికల దృష్యా జిల్లాలోని వికారాబాద్ నియోజక వర్గానికి సంబంధించి ఆర్ డి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి గురువారం నుండి ఏఆర్ ఓ కార్యాలయం నుండే విధులు నిర్వహించాలని తగు సూచనలు, సలహాలు చేశారు.

ఈ సందర్బంగా ఆయన వికారాబాద్ నియోజకవర్గానికి కేటాయించిన ఈవియంలను ఏర్పాటు చేసిన మేరినాట్ స్కూల్లోని స్ట్రాంగ్ రూమ్ ను ఆయన పరిశీలించారు.స్ట్రాంగ్ రూం వద్ద ఏర్పాటు చేసిన అన్ని సౌకర్యాలను పరిశీలించి విద్యుత్, త్రాగునీరు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , తహసిల్దారు లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



హుసేన్పూర్లో ప్రచారం నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొడంగల్ మండలంలోని హుసేన్పూర్ గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్..పచ్చీస్ గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గత పదేళ్ల అన్యాయ కాలాన్ని సరిదిద్దే విధంగా సమగ్ర సామాజిక, ఆర్థిక, సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు పార్టీ అగ్రనేతలు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్జుఆజ్, గ్రామ అధ్యక్షుడు అమరేందర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

### మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్రెడ్డి



ఐనన్పల్లిలో అభివృద్ధి పనులపై చర్చిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని వార్డులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్రెడ్డి తెలిపారు. గురువారం ఐనన్పల్లి గ్రామంలో రోడ్ల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్ తదితర వాటిపై గ్రామస్థులతో చర్చించారు. ఎన్నికల కోడ్ ముగియగానే గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, వైస్ ప్రసిడెంట్ యాదిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిరిగాయపల్లి, సోమనుగుర్తి గ్రామాలలో

# పలు అభివృద్ధి పనులు ప్రారంభం

● సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ యాజమాన్యం

● సైబేజ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్మమునూర్ సురేష్



అభివృద్ధి పనులకు శంకుస్థాన చేస్తున్న దృశ్యం

పూడూర్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 18):
మండల పరిధిలోని సిరిగాయపల్లి, సోమన్గుర్తి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు సైబీజ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మమునూర్ సురేష్ అన్నారు. సిరిగాయపల్లి గ్రామంలో 9.60 లక్షలతో 234 మీటర్ల సిసి రోడ్ పనులు ప్రారంభించారు. దత్త గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు పాఠశాలకు పెయింటింగ్ సీసీ రోడ్డు పనులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేసినట్లు తెలిపారు. సోమనుగుర్తి గ్రామంలో హై స్కూల్ లో 7 లక్షల రూపాయలతో 101 మీటర్ల కాంపౌండ్ వాల్ ను కట్టించి రంగులు వేసినట్లతెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రెడ్డి సీనియర్ పిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ అనాపురపు సురేష్ మాజీ సర్పంచ్ కవిత వెంకట దాస్, గ్రామ పెద్దలు సీతారామరెడ్డి పెద్దిని నరసింహులు, పెంటయ్య, గంగాడ దాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీల పరిశ్రమతో ముప్పు....గాలి పీలిస్తే రోగాలు తథ్యం

- రాత్రివేళ రసాయనాల పొగతో శ్రీరామ కాలనీ
- గాలిలో కలుస్తున్న విషవాయువులు
- గుట్టు చప్పుడు కాకుండా రీసైక్లింగ్
- బ్యాటరీల పరిశ్రమలపై చర్యలు చేపట్టాలంటున్న స్థానికులు







గుద్దేటి బిక్షపతి శ్రీరామ కాలనీ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్18):తినే తిండి విషయంలో శ్రద్ధ పెరిగింది.తాగే నీటి విషయంలో మరింత జాగ్రత్త పడుతున్నాం. కానీ పీల్చే గాలి విషయంలో మనకింకా ఆ స్పృహ రాలేదు. నిజానికి తిండి కన్నా,నీటి కన్నా గాలినే మనం ఎక్కువ వినియోగిస్తాం.అప్పుడే మనం సజీవంగా ఉండగలుగుతాం. అయితే ఆ గాలి కలుషితమైతే....?అది మన మనుగడకే శాపంగా మారుతుంది.అలాంటి సంఘటనే ఇప్పుడు జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలనీలో చోటు చేసుకుంది. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు గ్రీన్ సిటీలో బ్యాటరీల పరిశ్రమతో వచ్చే పొగ గాలిలో కలవడంతో ఊపిరి పీల్చడంలో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు స్థానిక ప్రజలు.పాత బ్యాటరీ లో ఉన్న లిథినియం,యాసిడ్ ను కరిగించి కొత్త బ్యాటరీలు చేస్తూ మనిషి ప్రాణాలను సైతం లెక్క చేయడం లేదు.వాటిని రాత్రి 2: గంటల నుంచి ఉదయం 6:గంటల లోపు కాల్చి పొగను గాలిలో కలిపేస్తున్నారు.అందులో ఉండే సీసం,యాసిడ్ రసాయనాలు బూడిద చేసి వాటి ద్వారా లిక్విడ్ తీసి మరల కొత్త బ్యాటరీలను తయారు చేస్తున్నారు.ఎవ్వరికి అనుమానం రాకుండా ఈ తతంగం అంతా రాత్రివేళల జరుగుతోంది.అందరూ గాఢ నిద్రలో ఉంటూ వారికి తెలియకుండానే రసాయనాలతో కూడిన పొగ గాలి పీలుచుకుంటున్నారు.రాత్రి 2 దాటితే చాలు శ్రీరామ కాలనీలో పొగ మంచు ఉంటుంది.ఈ గాలి పీల్చడంతో క్యాన్సర్,గుండెపోటుతో పాటు ఊపిరితిత్తుల వంటి దీర్ఘకాలిక రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందంటున్నారు స్థానిక ప్రజలు.దీనికి సంబంధించి కొంతమంది స్థానికులు రాత్రివేళ పొగ ఏక్కడి నుంచి వస్తుందో అని ఆరా తీస్తే జల్ పల్లి మున్సిపాలిటీ 17వ వార్డు శ్రీరామ కాలనీ గ్రీన్ సిటీ కి సమీపంలో ఓ బ్యాటరీ పరిశ్రమ నుండి వెలువడుతుందని గ్రహించారు.తీరా అక్కడికి వెళ్లి చూస్తే అలాంటి పరిశ్రమలు అక్కడ ఎన్నో ఉన్నాయంటున్నారు.ఈ విషయంపై అక్కడ పనిచేసేవారిని ప్రశ్నిస్తే పొంతన లేని సమాచారం ఇస్తున్నారని అంటున్నారు స్థానికులు.అయితే ఈ బ్యాటరీల పరిశ్రమలు అంతా స్థానిక



నాయకుల,మున్సిపల్ అధికారుల అండదండలతోనే చలామణి అవుతున్నాయనే అంటున్నారు స్థానికులు.ఏది ఏమైనా మనిషి ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి పరిశ్రమలపై మున్సిపల్ అధికారులు శ్రద్ధ వహించి వెంటనే అక్కడి నుంచి తొలగించాలని కోరుతున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.

## బ్యాటరీ పరిశ్రమలను తొలగించాలి...స్థానికుడు



బ్యాటరీల రీసైక్లింగ్ తో రాత్రివేళ పొగ కమ్ముకుంటుంది. బ్యాటరీలను కాల్చడంతో వాటి నుండి వెలువడే రసాయనాలు గాలిలో కలిసి,ఊపిరి పీల్చడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.ఆగాలి పీల్చడంతో క్యాన్సర్, ఊపిరితిత్తులు లాంటి రోగాలు వస్తున్నాయి.అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి

అక్రమ నిర్మాణాలపై అధికారులకు

# ఎందుకంత శీతకన్నూ...?

- నర్కూడ అక్రమ నిర్మాణాలపై అధికారుల తూతూమంత్రపు చర్యలు
- ధ్వసమైన ఫిరంగి నాలాను యాథావిధిగా పునరుద్ధరించాలి
- గోదాములపై పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలి చౌదరిగూడ గ్రామస్థులు







శంషాబాద్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 18) : అక్రమ నిర్మాణాలపై అధికారులకు సీతకన్ను అనడానికి నిన్న గురువారం శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో అక్రమ నిర్మాణాలపై అధికారులు చేపట్టిన చర్యలే నిదర్శనమని చెప్పవచ్చు. నర్కూడ గ్రామ పరిధిలో భారీస్థాయిలో గోడౌన్ల నిర్మాణాలు చేపడుతున్నారు అయితే... ఈ గోదాములకు ఆనుకునివున్న గత వైభవ చరిత్రగల ఫిరంగి నాలాను పూర్తిగా ద్వంసంచేసి పూర్చి నాలామీదుగా వారి యొక్క గోదాములకు, గిడ్డంగులకు దారులు ఏర్పాటు చేస్తున్నారనీ... చూదర్గూడ గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదులు సమర్పించారు. ఈ ఫిర్యాదులు సమర్పించిన వారిపై, ప్రశ్నించిన మీడియా పరతినిధులపై రెవెన్యూ అధికారులు బెదిరిస్తు... మీపై కేసులు పెడతామని బెదిరించడం జరిగింది. అనంతరం అధికారులు నామమాత్రంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయినా వారం రోజులు గడుస్తన్నా ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో చౌదర్గూడ గ్రామస్తులు జిల్లా కలక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు సమర్పించారు. అనంతరం వెంటనే ఆగమేఘాలమీద ఎంపీఓ ఆద్వర్యంలో గోములపై చర్యలు చేపడాతామని వచ్చి... తూతూమంత్రంగా నామమాత్రంగా రెండు జేసీబీలతో ఒక్క చిన్న గోడను కూల్చి ఫోటోలు తీసుకుని చర్యలు తీసుకున్నామని చెపుతు చేతులు దులుపున్నారు అధికారులు. జిల్లా కలక్టరుకు చెప్పినా అధికారులు ఇలాంటి తీరును ప్రరదర్శించడంపై చౌదర్గూడ గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రభూత్వ ఆస్తులకు రక్షనగా వుండాల్సిన అధికారుల తీరు ఇలావుంటే ఎలా..? అధికారులకు ఆ గోదాలపై అంత ప్రేమ సీతకన్ను ఇందుకో..? అధికారులు ఏమైనా రాజీపడుతున్నారా..? అని చౌదర్గూడ గ్రామ ప్రజలు అంటున్నారు. పూర్తి స్థాయిలో గోదాములపై చర్యలు చేపట్టాలి వెంటనే ఫిరంగి నాలాను పునరుద్ధరించాలి లేదంటే జిల్లా కలక్టరుకు మరోసారి కలిసి అధికారుల తీరుపై ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

# ప్రభుత్వ భూమిలో ఎడ్లమంద..

**-వెంకటేశ్వర కాలని సర్వే నెంబర్ 22/పి. 23,24,25,26,44 పార్కు స్థలం కబ్జా.. - మున్సిపల్ పర్మిషన్ నెంబర్ 0194/బిపి/3128/2024...**






మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః మణికొండ మున్సిపల్ నెక్నాంపూర్ విలేజ్ వెంకటే శ్వర కాలనీలో బిల్డర్స్ బరితెగింపుతో ప్రభుత్వ భూములు మింగుతున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకొవడం లేదు. మణికొండ మున్సిపల్లోని గజం స్థలం కోనాలన్నా లక్షలు పలుకుతున్నా ప్రాంతంలో ప్రభుత్వ సర్వే నెంబర్లకు బై నెంబర్లు వేసి సబ్రిజిస్టర్ కలుపుకొని జోరుగా అమ్మకాలు చేస్తున్నా రెవిన్యూ శాఖ అధికారులు మౌనం వెనుక రహస్యం ఎంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మొద్దు నిద్ర పోతున్నట్లు వ్యవహరిస్తున్న తీరు అందరికి ఆశ్చర్యానికి గురి చేస్తుంది. సర్వే 44 ఏ 1,2 స్థలంలో మున్సిపల్ పర్మిషన్ (0194/3128/2024) తీసుకొని నిర్మాణాలు చేస్తున్న అడ్డుకునే అధికారులు లాలూచీ పడుతున్నారు. గత టౌన్ ప్లానింగ్ అధికారి వెళుతూ వెళుతూ ప్రభుత్వ స్థలాలను కూడా నిర్మాణ అనుమతులు ఇవ్వడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురౌవుతున్నారు. మణికొండ మున్సిపల్లోని వెంకటేశ్వర కాలనీలలో పార్కులు కబ్జా చేసుట్లో పార్కుల బిల్డర్లు దిట్ట. కబ్జాలకు కళ్లేం వేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై పిర్యాదులు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను బే నెంబర్స్తో కబ్జా చేస్తూ జోరు అక్రమాలు చేస్తున్న జాడలేని రెవెన్యూశాఖ అధికారులు వారి వాట వారికి పక్కన పెట్టడంతో పార్కులు, చెరువులు నాళాలు మాయం చేస్తున్నా చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. గండిపేట మండల్ ఆఫీస్కి చలనం లేకుండా ఉండడంతో ఉండడంతో ఇదే అదునుగా భావిస్తూ యూఎల్సి స్థలాలు ఉన్న సర్వే నెంబర్ 146లో ఈవివి కాలనీ వద్ద ఫ్లోర్ మీద ఫ్లోర్ వేస్తున్నారు. గతంలో పని చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి ఇష్టానుసారంగా పర్మిషన్లు ఇచ్చి కోట్లు దండుకొని బిల్డింగ్ పర్మిషన్లు దండు పాళ్యం మించి ఆకృతాలు చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అతను ఇచ్చిన పర్మిషన్లుచూపుతూ 8వందల గజాల పార్కు స్థలంలో నిర్మాణం చేపట్టిన సదరు వెంకటేశ్వర పార్కు ల బిల్డర్ డాక్యుమెంట్లు పరిశీలించి ఆగడాలను కల్యం వేసి పర్మిషన్లు రద్దు చేసి ప్రభుత్వ స్థలం కాపాడుకోవల్సిందిగా కొరుతున్నారు. గత ంలో ఇదే బిల్డర్ వెంకటేశ్వర్ కాలనీలో నిర్మాణ చేసిన పత్రాలు కూడా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకొవలిసిందిగా ప్రజలు కొరుతున్నారు.



## ఏడేళ్ల కుమారునితో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్18):ఏడు సంవత్సరాల కుమారునీతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రహ్లాద్ ప్రమాణి 8సంవత్సరాల క్రితం కవిత ప్రమాణీ 23 సంవత్సరాలు తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది.వారికి ఏడు సంవత్సరాల వయస్సు గల ఒక అబ్బాయి ఉన్నాడు.నాలుగేళ్ల క్రితం జీవనోపాధి కోసం శ్రీరామ కాలానికి వచ్చారు. అయితే ఈనెల 17న సుమారు 10:గంటలకు అతను తన పనికి వెళ్ళాడు.అతని భార్య కొడుకు ఇంట్లో ఉన్నారు. మధ్యాహ్నం 2:గంటలకు తన పని నుండి ఇంటికి తిరిగి వచ్చి చూడగా అతని భార్య కుమారుడు కనిపించలేదు.అయితే అతని ఇంటి సమీపంలో ఉండే 43సంవత్సరాల రోహిత్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ ప్రహ్లాద్ ప్రమాణి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నాయకులు సమన్వయంతో పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలి

**– టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



కాంగ్రెస్ పార్టీలో చేరిన కొర్రెముల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 18) : పార్లమెంట్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు కర్రె జంగయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు దయ్యాల అంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొగుళ్ళ సంతోష్ కుమార్ గౌడ్, నాయకులు మాటూరి రవి కుమార్, కట్ట నాగేష్ గౌడ్, వంగాల సురేందర్ రెడ్డిలతో పాటు మరికొంత మంది నాయకులను వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, సమన్వయంతో పార్టీకోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ గోపు బాల్‌రాజ్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు జువ్వ స్వామి, గుమ్మడివెల్లి భాస్కర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన కొర్రెముల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

# మల్కాజిగిరి స్థానానికి నామినేషన్ల స్వీకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి నామినేషన్‌లు గురువారం మేడ్చల్ జిల్లాలో (8 )మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 1. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్, 2. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల జమున నామినేషన్, 3. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాలది పవన్ కుమార్ నామినేషన్ 4. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బేగరి లోకేష్ నామినేషన్ 5. అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం 6. ఇండిపెంట్ అభ్యర్థిగా చిలకా చంద్రశేఖర్ నామినేషన్, 7. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మలోటు శంకర్ నామినేషన్, 8. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, వెరసి మొత్తం 9 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# ఉద్దెమర్రిలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18) : ఉద్దెమర్రి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. గురువారం మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో రెడ్డి సంగం ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి బలరాం రెడ్డి, కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి, భవానంద్ చారి, వడ్డెల ఆంజనేయులు, రెహమాన్, బాలపోచయ్య, సత్యనారాయణ, శేఖర్ వారి అనుచరులు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేశం, మండల ప్రెసిడెంట్ నరసింహులు యాదవ్, సీనియర్ నాయకులు విష్ణు గౌడ్, విలేజ్ ప్రెసిడెంట్ తునికి వెంకటేష్, మాజీ సర్పంచ్ బాల నరసింహ, సీనియర్ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆకుల నాగేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో పెరుగు బసంతోత్సవం

- రాత్రి ఘనంగా రథోత్సవం





యాలాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18)ః

యాలాల మండలం జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా గురువారం దేవాలయ ఆవరణలో పెరుగు బసంతోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ హన్మంత్ రావు ఆలయ మేనేజర్ ఆధ్వర్యంలో శ్రీరామచంద్రమూర్తి ఉస్తావావిగ్రహాలను శేష వాహనంపై ఊరేగింపు నిర్వహించి పెరుగు బసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రాత్రి ఘనంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. యాలాల ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో బందబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బసంతోత్సవం పెరుగు కుండ కోసం భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కుండలో పెరుగుతో పాటు కుండలో చిన్న చిన్న ముక్కలు చేసి ఆలయ ప్రధాన అర్చకులు వరదరాజ్ జోషి,జంగం బిచ్చయ్య స్వామి భక్తులపై వేయగా వారు అవి దొరికిన వారు అదృష్టంగా భావిస్తారు. ఆ ప్రసాదాన్ని ఇంట్లో పెట్టుకోవడం వల్ల నవధాన్యాలు ఆహార ధాన్యాలు కోదువ ఉండదని ప్రజల నమ్మకం. మరోవైపు దేవాలయ సమీపంలో ఉన్న చెరువులో ఉత్సవ విగ్రహాలకు పుణ్య స్థానాలు నిర్వహించి యధావిధిగా దేవాలయంకు విగ్రహాలను చేర్చారు. ఈ కార్యక్రమంలో బంజారా మహిళలు నృత్యాలు నిర్వహించారు.

# నేర నియంత్రణలో పోలీస్‌లు కఠినంగా వ్యవహరించాలి

- విధి నిర్వహణలో అప్రమత్తత ఎంతో అవసరం
- రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్





కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,18):నేర నియంత్రణలో పోలీస్‌లు కఠినంగా వ్యవహరించాలని,విధి నిర్వహణలో అప్రమత్తత ఎంతో అవసరం అని రాచకొండ పొలిస్ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ అన్నారు.గురువారం రాచ కొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ కీసర పోలీస్ స్టేషన్ అధికారు లతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసులు విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ వెంకటయ్య, ఎస్సైలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# శామీర్‌పేట దర్గా వద్ద చలివేంద్రం

- గత 11 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న
- వంగ వెంకట నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్18): శామీర్‌పేట దర్గా ఎదురుగా చలివేంద్ర కేంద్రాన్ని విద్యార్థుల చేత ప్రారంభించిన విఎస్ఆర్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలం శామీర్‌పేట దర్గా ఎదురుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రం అనేది ప్రజల దాహాన్ని తీర్చేందుకు గత 11 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ఎస్వీఆర్ ఫ్యామిలీ. ఉచితంగా మంచి నీటి కేంద్రం కొత్త కుండలలో మంచినీటిని నింపడం వలన ఈ నీరు చల్లగా ఉంటుంది. ఎక్కువగా దాహం వేసే ఈ కాలంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలోవంగ సంజీవరెడ్డి, పెద్ద శ్రీను, సుభాష్ రెడ్డి, జావిద్, వంగ సుధాకర్ రెడ్డి, ఆష్ క్రికెట్ అకాడమీ పిల్లలు తో రావడం జరిగింది.



# రాగిడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● కేటీఆర్‌ను కలిసిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మాజీ మంత్రి కేటీఆర్‌తో మేయర్ జక్కా

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు సూచించారు. తెలంగాణ భవన్లో పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కోసం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని తెలిపారు.తెలంగాణ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం, నాణ్యమైన కోతలు లేని విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ వంటి అభివృద్ధి పనులు, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడి కార్మికులకు ఆసరా పించన్ల పంపిణీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో అడబిడ్డల పెండ్లిళ్ళకు సహాయం వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, పార్లమెంట్లో లో తెలంగాణ వాణి వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు అవసరమని,అందుకు గాను సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారన్నారు. చేపట్టవలసిన కార్యాచరణపై సుధీర్ఘంగా చర్చించి కేటీ రామారావు దిశానిర్దేశం చేశారని మేయర్ వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## పాల్‌మాకుల్–ముచ్చింతల్ లింకు
# రోడ్డుపై నీటిని తోడేసిన అధికారులు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : పత్రికల వరుస కథనాలకు, ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహా ఆద్వర్యంలో ముచ్చింతల్ గ్రామ ప్రజల పోరాటంతో... ఎట్టకేలకు అధికారులు స్పందించి పాల్మాకుల్ నుండి వయా ఇలాంశేరి మీదుగా వున్న లింకు రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించి రోడ్డును పునరుద్దరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఇందుకు ముచ్చింతల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనుకున్న విధంగా ఆనీటిని ఖాళీ చేయించినందుకు అధికారులకు, చిలకమర్రి నర్సింహాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు ముచ్చింతల్ గ్రామ ప్రజలు. ఈ సందర్బంగా చిలకమర్రి నర్సింహా మాట్లాడుతు... పాల్మాకుల్ ముచ్చింతల్ రోడ్డు సమస్య పరిష్కరింటకు సహకరించిన అధికారులకు, మీడియా మిత్రలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. ఒక ఊరు సమస్యను పరిష్కరించాలంటే ఒక్కరితో సాధ్యం కాదు అందుకు గ్రామ ప్రజల సహకారం లేకపోతే ఏమీ సాధ్యపడదు కనుక నాతోపాటు సమస్యపై అధికారుల దృష్టికి తీసుకుపోవడాని సహకరించిన ముచ్చింతల్ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఇప్పటికైన ముచ్చింతల్ గ్రామ ప్రజలు సంఘటితమై ఒక శక్తిగా పోరాడితే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోగలు గుతామని ఆయన సూచించారు.

## అనారోగ్యంతో ఉన్న ఉపాధిహమీ కూలీలను
# ఎట్టి పరిస్థితుల్లో పనిలోకి తీసుకోవద్దు

● టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్18)ఃవేసవి కాలాన్ని దృష్టిలో ఉంచు కొని జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ ఈజిఎస్) క్రింద చేపట్టిన పనులకు అనారో గ్యంతో ఉన్న లేబర్‌ను ఎట్టిపరిస్టితిలో తీసు కోవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన టెలి కాన్ఫరె న్సు ద్వారా సంబంధిత అధికారులతో మాట్లా డారు. ఆయన మాట్లాడుతూ... జిల్లాలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిజిట్ నోటిఫికేషన్ విడుదల అయినదని , అట్టి నోటిఫికేషన్‌ను ప్రతి ఎంపిడి ఓ , తహసిల్దార్,ఆర్ డి ఓ, ప్రతి గ్రామ పంచాయతి కార్యాలయం నందు డిస్ప్లే చేయాలని తెలిపారు. లేబర్ మొబిలైసేషన్ జరగాలని, వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని అనారోగ్యంతో బాధపడే లేబర్‌ను పనిలోకి తీసుకోరాదని, యాక్టివ్ గా ఉన్న లేబర్ ను పనిలోకి తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్ళే రోడ్ల ను బాగు చేయడం, ముళ్ల పొదలు తొలగించడం ,ఇరిగేషన్, నీటి పొదుపుకు సంబంధించిన పనులు గ్రామాలకు ఉపయోగపడే పనులు జరగాలని, ఇప్పటి వరకు పూర్తి అయిన పనులకు తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని తెలిపారు.ప్రణాళిక ప్రకారం పనులు చేస్తే లక్ష్యం చేరుకోవచ్చని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్సులో డిఆర్‌డిఎ శ్రీనివాస్,డిపిఓ జయసుద,సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

## నిరిచ్ మండ్ హోటల్ ప్రారంభం
# యువత స్వయం కృషితో అభివృద్ధి చెందాలి
### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 18) యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి అని ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని తమ్మలోని గూడ సమీపంలో సాగర్ రహదారిపై ఉన్న నిరిచ మాండ్ హొటల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రెడ్డి ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి తో అభివృాఎద్ది పదంలో నడవాలి అని అన్నారు. వ్యాపార రంగంలో సహణం తో ముందుకు సాగాలి అన్నారు. వ్యాపార లాభాలు రావడం నిలకడగా ఉండాలి లాభం నష్టం సమతుల్యం చేసుకుంటూ వెళ్ళాలి అని సూచించారు. హోటల్ యజమాన్యం వెంకటేష్ ఎమ్మెల్యేకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, కొత్త కుర్మా మంగా శివకుమార్, రమావత్ శ్రీనివాస్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ, సంధాని, ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, గజ్జి రామకృాఎష్ణ యాదవ్, తక్కలపల్లి మాజీ సర్పం చ్ సంతోష రమేష్, పడకంటి శేఖర్ గౌడ్, గాలయ్య, మాజీ ఎంపి టిసి గడాల మల్లేష్, గులాం అక్బర్. కోరే జగదీష్ రావు. తదిత రులు పాల్గొన్నారు.



# అడ్డుకోవాల్సిన అధికారులే.... అండదండలు కల్పిస్తున్నారు!

● అధికారుల అండదండలతో పట్టా పగలు ఇసుక రవాణా
● పోలీసులా ఎదురుగానే పసిపిల్లాడు ఇసుక ట్రాక్టర్ నడుపుతున్న స్పందించని పోలీస్ సిబ్బంది
● ఫిల్టర్ ఇసుక తయారు చేయడానికి అధికారుల అండదండలు ● నెల నెల మామూలు చెల్లిస్తున్నమంటున్న ఇసుక ఫిల్టర్స్ యజమానులు



కుల్కచర్ల,మేజర్‌న్యూస్ (ఏప్రిల్18): అధికారుల అండదండలతో ,పోలీసుల ప్రోత్సాహంతో మట్టిని తవ్వి ఫిల్టర్ ఇసుక తయారు చేసి రవాణా చేస్తున్నారు. ఫిల్టర్ ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా మండల వ్యాప్తంగా అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతలు లేకుండా మట్టి తవ్వకలు నిర్వహించి ఆ మట్టిని బోరు నీటితో కడిగి ఇసుకగా మార్చి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు ఇండ్ల నిర్మాణానికి, ప్రభుత్వం పనులు నిర్వహిస్తున్న కాంటాక్ట్ పనులకు, మోరీలకు వాడుతున్నారు. ఫిల్టర్ ఇసుకతో నిర్మించిన నిర్మాణాలు కొద్ది రోజులకి కూలిపోతున్న అధికారులు మాత్రం స్పందించకపోవడంతో సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల పరిధిలోని చాపలగూడెం,ఇప్పాయిపల్లి, రాంపూర్,కుసుమ సముద్రం, అనంతసాగర్, పుట్టప్పహడ్, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల నుండి నిత్యం ఫిల్టర్ చేసిన ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు, పోలీసు లకు గ్రామంలోని యువకుల సమాచారం అందిస్తే అధికారులు, పోలీసులు స్పందించ క పోగా ఫోను చేసి సమాచారం అందించిన యువకుల వివరాలను ఇసుక ట్రాక్టర్ల యజమానులకు తెలియజేస్తున్నారు. దీంతో గ్రామాలలో లేనిపోని గొడవలు సృష్టిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు ఫిల్టర్ ఇసుక ట్రాక్టర్ల యజమానులతో కుమ్మక్కై సమాచారమిచ్చిన వారి పేర్లను తెలియజేయడమేమిటని యువకులు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థుల సైతం దర్జాగా పోలీసుల ముందే అక్రమ ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్న గాని లాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో కొనసాగుతున్న ఇసుక ఫిల్టర్ పై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# కటిక పేదరికం నుండి కలెక్టర్ దాకా...

● ఐఏఎస్ సాధించిన తరుణ్ ఆదర్శంగా తీసుకోవాలి



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 18)ః పూడూరు మండల పరిధిలోని మంచన్పల్లి గ్రామానికి చెందిన తరుణ్ ఐఏఎస్ సాధించడంతో గురువారం గ్రామస్తులు తిరుమల రావు పంతులు, కాజా పాషా శాలువా కులమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తిరుమలరావు పంతులు మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివితే విజయం తన బానిస అవుతుందని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చి పెట్టిన తరుణ్ ను అభినందించారు విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తరుణ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు విరాళం

శంకర్ పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 19).... గ్రామాభివృాఎద్ధికి తన వంతు కృాఎషి చేస్తానని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఆసిఫ్ అన్నారు. కొత్తపల్లి గ్రామంలోని బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం రోజున ఆయన రూ. 63000 లు గ్రామ పెద్దలకు విరాళంగా అందజేశారు. పండుగలు, ఉత్సవాలు సంస్కృాఎతి సాంప్రదాయాల మధ్య జరుపుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలోని ఉత్సవాలను కులమతాల కు అతీతంగా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలన్నారు. మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆసిఫ్ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి విరాళం అందజేయడంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల పర్వం షురూ...

● మొదటి రోజు మల్కాజిగిరి స్థానానికి ఎనిమిది నామినేషన్లు దాఖలు ● బి.జె.పి అభ్యర్థిగా ఈటెల రాజేందర్ తో పాటు జమున రాజేందర్ నామినేషన్ల దాఖలు ● వారితో పాటు మరో ఆరుగురు స్వతంత్రులు ● నామినేషన్లు స్వీకరించిన ఆర్.ఓ గౌతం పొట్రు ● కలెక్టరేట్ వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ● ట్రాఫిక్ జామ్ తో ఇబ్బంది పడ్డ వాహనదారులు ● ఏర్పాట్లలో లోపాలు... ప్రజల నుంచి విమర్శలు


ఈటెల భార్య జమున నామినేషన్ దాఖలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి మొదటి రోజు మొత్తంగా ఎనిమిది మంది నామినేషన్లు దాఖలు చేసుకున్నారు. ఇందులో, ప్రధానంగా బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తో పాటు మరో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులున్నారు. ఇందులో ఈటెల జమున వేరుగా నామినేషన్ దాఖలు చేయటం విశేషం.

**కలెక్టరేట్ వద్ద గట్టి పోలీస్ బందోబస్తు:** నామినేషన్ల స్వీకరణ ను పురస్కరించుకుని కలెక్టరేట్ కు వంద మీటర్ల దూరంలో బిట్స్ క్రాస్ రోడ్డు వద్ద అలాగే ఉప్పర్పల్లి గ్రామ ఎంట్రెన్స్ వద్ద గట్టి పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలు చేయనున్న అభ్యర్థులతో పాటు మరో నలుగురిని కలెక్టరేట్ లోనికి అనుమతించారు.

**ట్రాఫిక్ జామ్ తో ఇబ్బంది పడ్డ వాహన దారులు:**

నామినేషన్ల దాఖలు సందర్భంగా, బిట్స్ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీనితో నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నామినేషన్ దాఖలు చేయటానికి బి.జె.పి అభ్యర్థి ఈటెల రాజేందర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇక్కడికి ర్యాలీగా చేరుకోవటంతో వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ ప్లేస్ లేక ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు రోడ్డు మీదనే నిలిచిపోవడంతో అర్థగంట పాటు ఈ రోడ్డుగుండా వెళ్ళే వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ ను కంట్రోల్ చేయటానికి పోలీస్ కు కూడా ఇబ్బందులు పడ్డారు. బి. జె.పి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయటానికి కలెక్టరేట్ లోనికి వెళ్లిన తర్వాత పోలీస్ లు వాహనదారులకు పక్కకు పంపించటంతో ట్రాఫిక్ సమస్య సర్దుమనిగింది.


స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేస్తున్న దృశ్యం


స్వతంత్ర అభ్యర్థి నామినేషన్

**ఏర్పాట్లలో లోపాలు:** నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సందర్భంగా, వాహనాల పార్కింగ్ , అభ్యర్థులతో వచ్చే పార్టీల నాయకులు, కార్యకర్తలకు ఏటువంటి షెల్టర్ ఏర్పాటు చేయక పోవటం పట్ల ఇక్కడకు వచ్చిన వారు జిల్లా యంత్రంగాన్ని శాప నార్థాలు పెట్టారు. అభ్యర్థులతో కలెక్టరేట్ కు వచ్చిన నాయకులు, స్వాతంత్ర్య అభ్యర్థులు అలాగే, బందోబస్తుకు వచ్చిన పోలీస్ సిబ్బంది, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధులు మండు టెండల్లో నిలువ నీడ లేకుండా రోడ్డు పైనే వేచి ఉండాల్సి రావటం గమనార్హం. వీరికి తగిన ఏర్పాట్లు చేయటంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.

## ఎమ్మెల్యేపై శరత్ కుమార్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలి

● దోమ మండల్ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 18)ః పరిగి ప్రజల క్షేమం గురించి ప్రజల గురించి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి తన ఆస్తులు అమ్ముకొని సేవా కార్యక్రమం చేశాడని దోమ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. కాని శరత్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలకు సరికాదన్నారు. దేనికైనా ఓపిక ఉండాలని ఆ ఓపిక శరత్ కుమార్ రెడ్డికి లేదన్నారు. పూటకు ఓ పార్టీ మారే శరత్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేను విమర్శించే స్థాకి కాదన్నారు. మరోసారి ఎమ్మెల్యే గురించి అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ఃఅక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం... కుల్కచర్ల మండలం పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన చిల్లా మహేష్ అనుమతులు లేకుండా తన ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ శీలం రాజు అనుమతి పత్రాలు లేవని చెప్పడంతో పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అన్వేష్ రెడ్డి మాట్లాడు తూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

# ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి

● చేన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి

(పూడూరు మేజర్ న్యూస్):-సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చేన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన కొప్పుల వర్షితకు ఆన్లైన్ మోసం ద్వారా 80 వేల రూపాయలు టోకరా పెట్టినట్లు తెలిపారు ఓ అపరిచిత వ్యక్తి వ్యక్తి నుండి 7369343354 నెంబర్ నుండి ఫోన్ కాల్ వచ్చినట్లు తెలిపారు తను జాబుకు ఎంపికైనట్లు ఇంటి వద్ద నుండే జాబ్ చేసుకోవచ్చని మాయమాటలు చెప్పి 6/4/2024 నాడు తన అకౌంట్లో నుండి 80 వేల రూపాయలు డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉంటూ ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు వర్షిత తండ్రి కొప్పుల గోవర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జిగా రాజు



కోట్‌పల్లి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 18)ః వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోటపల్లి రాజు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ ఇన్చార్జిగా ఎన్నికయ్యారు. పీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రీతం నగరి నుంచి నియమాక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కోటపల్లి రాజు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన పార్టీ నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకముంచి చేవెళ్ల పార్లమెంటు ఇన్చార్జిగా నియమించినందుకు గ్రామ గ్రామం తిరిగి నా వంతు శాసశక్తుల కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలుపుకుకృషి చేస్తానని అన్నాడు.

## గణపతి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


గణపతి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః మేడిపల్లి ఏవీ ఇన్ఫో ప్రైడ్లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చాడకొండ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణపతి ఆశీస్సులతో ఏవీ ఇన్ఫోప్రైడ్ నివాసితులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కారక్రమంలో నాయకులు శ్రీ లత బద్రు నాయక్, జంగా చారి, పవన్ గౌడ్, అయిలేష్ యాదవ్, మహ్మద్ మజార్ మణిరాం నాయక్, ఉప్పరి ఉదయ్కుమార్, పి. రాజు, శారద మహేష్ గౌడ్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



(పూడూరు మేజర్ న్యూస్):-బంధాలన్నింటిలోకెల్లా వివాహ బంధం చాలా గొప్పదని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో శాంతి భాయ్ కిషన్ గార్ల కుమార్తె వివాహానికి మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య తో కలిసి పాల్గొన్నారు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య తన వంతు సహాయంగా 11 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సీతారాముల లాగా ఆదర్శ దంపతులుగా కొనసాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాములు నాయక్ పరశురాం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపం చెంది వ్యక్తి మృతి

● వివరాలు వెల్లడించిన ఎస్ఐ విఠల్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 18)ః పని చేయూ అని తన కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికి గుర్రై నపరాతి గని నీటిలోలో దుంకి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కొట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మల్కాపూర్ గ్రామానికి చెందిన అంజిలప్ప (26) గత కొన్ని రోజుల నుండి పని చేయకుండా తిరుగుతూ ఉండడంతో అక్క, తల్లి మందలించడంతో మనస్థాపానికి గుర్రై గురువారం మల్కాపూర్ గ్రామ చివర్లో గల నపరాతి గనులలోని నీటిలో దుంకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు అంజిలప్పను పాడుబడ్డ గనిల్ నీటిలో నుండి శవాన్ని తీసి పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## 20న ఈసీఐఎల్ వద్ద సిపిఎం బహిరంగ సభ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 18): మేడ్చల్ - మల్కాజ్ గిరి సి.పి.ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న ఈసీఐఎల్ చౌరస్తా లో సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు. గురువారం ఆయన ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నారు. బహిరంగ సభలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సత్యం : సి.పి.ఐ(ఎం)
మేడ్చల్ జిల్లా కార్యదర్శి

